పేదలకు వైద్య విద్య దూరం



ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతోంది. మెడికల్ కళాశాలలను మరింత అభివృద్ధి చేసి పేద విద్యార్థులకు ఎక్కువ సీట్లను అందుబాటులోకి తీసుకురావాలి. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయాలని చూడడం తగదు. వారికి అన్యాయం జరిగేలా చర్యలు చేపడితే విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేస్తాం.

- తడుకు చందు, ఏబీవీపీ నాయకుడు, నాయుడుపేట



ఆందోళనలకు పూనుకుంటాం



ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తే సీఐటీయూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటాం. డాక్టర్ కావాలన్న పేద విద్యార్థుల ఆశలను అడియాసలు చేసేలా ప్రభుత్వం వ్యవహరించడం దారుణం. ప్రభుత్వం మెడికల్ కళాశాలల అభివృద్ధిపై దృష్టి సారించాలి. అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదు.

- శివకవి ముకుంద, సీఐటీయూ మండల కార్యదర్శి, నాయుడుపేట

పేద విద్యార్థులకు అన్యాయం




ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం వల్ల పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులు రూ.లక్షలు చెల్లించి ప్రైవేట్ మెడికల్ కాలేజీలో చదవాలంటే కష్టం. ప్రభుత్వ కాలేజీల సంఖ్యను పెంచి పేద పిల్లలు డాక్టర్లు అయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. లేకుంటే వారు వైద్య విద్యకు దూరం అవుతారు.

– ఆశ్రిత, ప్రగతి కళాశాల విద్యార్థిని, కోట

బాబు ష్యూరిటీకి లేదు గ్యారెంటీ

‘మేము అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను పక్కాగా అమలుచేస్తాం. వాటికి నేను గ్యారెంటీ’ అని చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఊరూవాడా ప్రచారం చేశారు. ఇందులో అన్నదాతా సుఖీభవ పథకం కింద రైతుకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం ఇస్తాం. బడికి వెళ్లే పిల్లలు ఇంట్లో ఎంత మంది ఉన్నా వారికి తల్లికి వందనం పేరిట ఒక్కొక్కరికి రూ.15 వేలు అందజేస్తాం. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. లేనిపక్షంలో ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి మంజూరు చేస్తాం. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకూ నెలకు రూ.1500 ఇస్తాం, ప్రతి ఇంటికీ ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తాం. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తాం అని మేనిఫెస్టోలో ప్రకటించారు. వాటిని చంద్రబాబుతోపాటు కూటమి నేతలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. సెపెంబర్ 20వ తేదీకి అధికారంలోకి వచ్చి వంద రోజులు అవుతుంది. పథకాల ఊసే లేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పంటల సాగు మొదలైనా రైతుకు పెట్టుబడి సాయం అందలేదు. అలాగే పాఠశాలలు ప్రారంభమై వంద రోజులు గడిచినా తల్లికి వందనం ఇవ్వలేదు. మిగిలిన పథకాల ఊసే లేదు. గతంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చెప్పినవి చెప్పినట్టుగా పథకాలను అమలుచేసింది. కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలుచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సూపర్ సిక్స్ హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ప్రజల డిమాండ్

నిరుద్యోగ భృతి



గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని
మహిళలు - 2,14,747
ప్రతి నెలా ఇవ్వాల్సిన మొత్తం - రూ.76.01

ఆడబిడ్డ నిధి




గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని
మహిళలు - 3,03,087
రూ. 1500 చొప్పున ఇవ్వాల్సిన మొత్తం - రూ.45.47 కోట్లు



గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని
మహిళలు - 3,84,688
నెలకు సరాసరి రూ.3 వేలు అనుకుంటే - రూ.117 కోట్లు

అన్నదాత ఆర్థిక సాయం



గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని
రైతులు - 1,16,023
వారికి ఏడాదికి రూ. 20 వేలు చొప్పున ఇవ్వాల్సినమొత్తం - రూ.232.29 కోట్లు

ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు



గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని
కుటుంబాలు - 2,14,747
ఏడాదికి 3 చొప్పున ఇవ్వాల్సిన సిలిండర్లు - 6,44,241
వాటికి అయ్యేమొత్తం - రూ.54.11 కోట్లు

వైఎస్సార్ సీపీ పాలనలో కలిగిన లబ్ధి

గూడూరు నియోజకవర్గం

విద్యార్థుల సంఖ్య	- 32,880
అమ్మ ఒడి లబ్ధి	- రూ.146.54 కోట్లు
చేయూత లబ్ధిదారుల సంఖ్య	- 23,537
అందజేసిన మొత్తం	- రూ.155.76 కోట్లు
రైతుల సంఖ్య	- 28,130
రైతు భరోసా లబ్ధి	- రూ 182.85 కోట్లు

సూళ్లూరుపేట నియోజకవర్గం

విద్యార్థుల సంఖ్య	- 39,276
అమ్మ ఒడి కింద అందజేసిన మొత్తం	- రూ.113.99 కోట్లు
రైతుల సంఖ్య	- 34,381
అందజేసిన మొత్తం	- రూ.149.54 కోట్లు
చేయూత లబ్ధిదారులు	- 44,001
అందజేసిన మొత్తం	- రూ.114.10 కోట్లు

వెంకటగిరి నియోజకవర్గం

విద్యార్థుల సంఖ్య	- 27,910 మంది
అమ్మ ఒడి కింద మొత్తం	- రూ.109,88,15,095
రైతు భరోసా లబ్ధిదారులు	- 38,284
అందిన లబ్ధి	- రూ.142,31,90,403
చేయూత లబ్ధిదారులు	- 15,936
అందజేసిన మొత్తం	- రూ.74,93,59,000

తల్లికి వందనం



గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని
విద్యార్థులు - 1,18,675
వారికి ఏడాదికి ఇవ్వాల్సినమొత్తం - రూ.178.38 కోట్లు

అప్పుడు అలా ఇప్పుడు ఇలా



అప్పటిలో పొదుపు మహిళల రుణాలు మాఫీ చేస్తామని చెప్పి అధికారంలో వచ్చిన తర్వాత చంద్రబాబు మోసం చేశారు. ఇప్పుడు బాబుతో పాటు కూటమి నేతలు అధికారంలోకి వచ్చి వంద రోజులు అవుతున్నా పథకాల గురించి పట్టించుకోలేదు. రూ.1500 ఇస్తారా లేదా అనే అనుమానం ఉంది. - ఎం.భారతమ్మ, శ్రీధనమల్లి

ఇద్దరు బిడ్డలకు ఇవ్వాల్సిందే



నాకు ఇద్దరు ఆడ బిడ్డలు. వారి చదువుల కోసం తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎన్నికలప్పుడు చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు నగదు ఇవ్వలేదు. ఎన్నికలకు ముందు ఒక లాగా, తర్వాత మరొకలా చంద్రబాబు మాట మార్చడం సరికాదు. - ఆళ్ల మణి, పెళ్లకూరు మండలం

ప్రతినెలా రూ.1500 ఇస్తారా..?



ఇంటి వద్ద టిఫిన్ అంగడి పెట్టుకుని జీవిస్తున్నాం. ఎన్నికలప్పుడు చంద్రబాబు ప్రతి మహిళకూ నెలకు రూ.1500 ఇస్తామని చెప్పారు. కుటుంబానికి ఆసరాగా ఉంటుందనుకున్నాం. అధికారంలోకి వచ్చి వంద రోజులు అవుతున్నా దాని ఊసే లేదు. రూ.1500 ఇస్తారా లేదా అనే అనుమానం ఉంది. - ఎన్ రమణమ్మ, తడ

నిరుద్యోగ భృతి కోసం నిరీక్షణ



నేను 2021లో డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నా. ఎన్నికలప్పుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ఆ పథకం కోసం నిరీక్షిస్తున్నాం. - నలగర్ల కోటి, సైదాపురం

తల్లికి వందనం ఎప్పుడిస్తారు సారూ..



మాకు ఇద్దరు పిల్లలు. తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున రూ.30 వేలు వస్తాయని ఆశ పడ్డాం. ఇప్పటి వరకు దాని ఊసే లేదు. ఫీజుల కోసం స్కూల్ యాజమాన్యం ఒత్తిడి చేస్తున్నారు. తల్లికి వందనం పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రార్థిస్తున్నాం. - నందిమాల అమరావతి, చాగణం, సైదాపురం మండలం

క్లుప్తంగా

నెలబల్లిలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

దొరవారిసత్రం: మండలంలోని 40 ఏళ్లు దాటిన ప్రతి మహిళా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని వైద్యులు తెలిపారు. నెలబల్లిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రం వద్ద బుధవారం స్విమ్స్, శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. పురుషులు, మహిళల్లో నోరు, రొమ్ము క్యాన్సర్ తదితరాలను పరీక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, నాయకులు రాధకృష్ణయ్య, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

కోట/సైదాపురం/చిట్టమూరు(చిల్లకూరు): : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా చూడవచ్చని కోట, సైదాపురం, చిట్టమూరు ఎంపీడీవోలు భవానీ, పురుషోత్తం శివకుమార్, షాలేట్ తెలిపారు. ఆయా మండలాల్లో బుధవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు.

ఆటో డ్రైవర్‌కు ఆర్థిక సాయం

గూడూరు రూరల్: ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్‌కు సహచర ఆటో డ్రైవర్లు బుధవారం కొంత ఆర్థిక సాయం అందించారు. గూడూరు పట్టణం బనిగేసాహెబ్‌పేటకు చెందిన ఆటో డ్రైవర్ మున్నా అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు నెలలుగా మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న సహచర ఆటో డ్రైవర్లు రూ.5,200లను ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. సీఐటీయూ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బీవీ రమణయ్య, ఆటో స్టాండ్ నాయకులు ఎస్‌కే మున్నా, ఆర్ లక్ష్మణ్, రఘు, హాషీమ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

చిట్టమూరు(చిల్లకూరు): పీఏసీఎస్‌లలో కంప్యూటరీకరణ చేపడుతున్నామని, ప్రతి రైతూ తప్పనిసరిగా ఆధార్‌ను అనుసంధానంతో పాటు ఈకేవైసీ చేసుకోవాలని వాకాడు సహకార సంఘం మేనేజర్ ఎం హరి తెలిపారు. ఆయన బుధవారం చిట్టమూరులోని పీఏసీఎస్‌లో రైతులతో సమావేశమయ్యారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

దక్కిలి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఎంపీపీ గోను రాజశేఖర్ తెలిపారు. ఆయన బుధవారం దక్కిలి ఏపీ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో అండర్ 14, అండర్ 17 విభాగంలో బాలబాలికలకు ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్) పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పోటీల్లో దక్కిలి, డీవడ్డిపల్లి, పాతనాలపాడు (కమ్మవారిపల్లి), తీర్థంపాడు, దగ్గవోలు, వడ్లమోపూరు హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14, 17 విభాగాల్లో ఖోఖో, వాలీబాల్, చెస్, యోగా, కబడ్డీ, బ్యాడ్మింటన్, షాట్ పుట్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ సమన్వయకర్త వెంకటయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఎంఈవో-2 పి.జగదీష్, దక్కిలి కాంప్లెక్స్ హెచ్‌ఎం నాగరాజు, ఎస్ఐ శివశంకర్, పీడీ, పీఈటీలు సుధాకర్, అమరావతి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మెడల్స్ అందజేస్తున్న ఎంపీపీ

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లపై కక్షసాధింపు

– కోర్టు ఆదేశాలూ బేఖాతరు

కోట: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. అవినీతి ఆరోపణలు లేని వారిని సైతం విధుల నుంచి తొలగించి తమ వారిని నియమించాలని అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. కోట మండలంలో ఆరుగురు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించారు. వారిలో జరుగుమల్లి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటకిష్టయ్య, కోట పద్మమ్మ, అల్లంపాడు సుబ్రమణ్యం, సిద్ధవరం సోమశేఖర్, వంజివాక పెంచలయ్య, కొత్తపట్నం ఫీల్డ్ అసిస్టెంట్ మస్తానయ్య ఉన్నారు. వారి స్థానంలో అధికార పార్టీ నేతలు సూచించిన వారిని అధికారులు విధుల్లోకి తీసుకున్నారు. తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లు హైకోర్టును ఆశ్రయించారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫీల్డ్ అసిస్టెంట్లు హైకోర్టు ఆర్డర్ కాపీని తీసుకుని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్‌ను కలవగా వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీవో పూర్ణిమను ఆదేశించారు. ఏపీవో కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లు తన కార్యాలయానికి రాకుండా అడ్డుకుంటున్నారు. వారు రెండు రోజులుగా మండల పరిషత్ కార్యాలయం వద్దే నిరీక్షిస్తున్నారు. తొలగించిన ఆరుగురు ఫీల్డ్ అసిస్టెంట్లు దళితులు కావడం గమనార్హం. ఈ విషయమై ఎంపీడీవో భవానీని వివరణ కోరగా ఇందులో తానేమీ చేయలేనన్నారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు తలొగ్గాలో, లేక కోర్టు ఆదేశాలను పాటించాలో అర్థం కాక ఒత్తిడికి గురవుతున్నామని పేర్కొన్నారు.



కోర్టు ఆదేశాలను చూపుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

జొన్న సాగుపై రైతులకు అవగాహన

కలువాయి: తోపుగుంట ఆర్‌బీకేలో బుధవారం ఎన్‌టీజే-5 హైబ్రిడ్ రకం జొన్నలు (నంద్యాల తెల్లజొన్నలు) సాగుపై వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. డీడీఏ శివనారాయణ, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ కె.కిరణ్ మాట్లాడుతూ ఈ రకం జొన్న ఐదు అడుగుల మేర పెరుగుతుందన్నారు. తద్వారా గాలుల తాకిడికి విరిగిపోదని, 120 రోజుల్లో పంట చేతికి వస్తుందని తెలిపారు. 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుందని తెలిపారు. గత ఏడాది ఈ రకం జొన్న సాగుచేసి అధిక దిగుబడి సాధించిన రైతు నాపా చంద్రశేఖర్ తన అనుభవాలను రైతులతో పంచుకున్నారు.

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం

దక్కిలి/చిల్లకూరు: చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతంగా ఉంటారని వెంకటగిరి ఐసీడీఎస్ సీడీపీవో శంషాద్ బేగం, గూడూరు ఐసీడీఎస్ ఏసీడీపీవో జ్యోతికిరణ్ తెలిపారు. దక్కిలి, చిల్లకూరు మండలాల్లో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. దక్కిలి సంగనపల్లి అంగన్‌వాడీ-2 కేంద్రంలో గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమళ, చిల్లకూరు సూపర్‌వైజర్ నాగిశెట్టి రేణుక, అంగన్‌వాడీ వర్కర్స్ రాజేశ్వరి, ప్రసన్న, పద్మమ్మ పాల్గొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

రాపూరు: పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు బుధవారం ముగిశాయి. ఇందులో భాగంగా స్వామి, అమ్మవారు శేష వాహనంపై కోన మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. అనంతరం స్నపన తిరుమంజనం చేశారు. వేద, దివ్య ప్రబంధ పారాయణం, శాంతి హోమం, పూర్ణాహుతి, నివేదన, శాత్తుమొర, మహాకుంభప్రోక్షణ చేపట్టారు. ఆలయ ప్రధానార్చకులు సీతారామయ్యస్వామి, పెంచలయ్యస్వామి మాట్లాడుతూ మహా పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిశాయన్నారు.



మహా పూర్ణాహుతి చేస్తున్న అర్చకులు

నేత్రపర్వంగా సుబ్రమణ్యస్వామి రథోత్సవం

చిట్టమూరు(చిల్లకూరు): చిట్టమూరు మండలంలోని మల్లాంలో వెలసిన శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఉదయం స్వామి, అమ్మవార్లకు విశిష్ట పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి ఉత్సవ మూర్తులను రథంపై కొలువుదీర్చారు. స్వామి వారు భక్తులను అనుగ్రహిస్తూ రథంపై ముందుకు సాగారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారి రథంపై ఉప్పు, మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు.



వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ

దక్కిలి: మడల కేంద్రమైన దక్కిలి సంగనపల్లి రోడ్డు సెంటర్ సమీపంలో ఉన్న ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దుండగులు చోరీ చేశారు. ఎస్ఐ శివశంకర్ కథనం మేరకు.. ఉత్తరప్రదేశ్ నుంచి తిరుమలకు సైకిల్ యాత్ర చేపట్టిన భక్తుడు మంగళవారం రాత్రి ఆలయంలో నిద్రించాడు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఉత్తర ద్వారం నుంచి లోనికి ప్రవేశించి హుండీని దొంగిలించారు. సమీపంలో దాన్ని పగులగొట్టి సుమారు రూ.15 వేలను చోరీ చేసినట్టు గ్రామస్తులు తెలిపారు. తిరుపతి నుంచి క్లూస్ టీమ్ వచ్చి పరిశీలించిందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శివశంకర్ తెలిపారు.

కొనసాగుతున్న కార్మికుల నిరసన

నాయుడుపేట టౌన్ : మేనకూరు సెజ్‌లో ఉన్న లాయల్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ వద్ద కార్మికులు బుధవారం కూడా నిరసన తెలిపారు. ప్రతి కార్మికునికీ న్యాయం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సెక్రటరి ఎగుదాల విజయకుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ముకుంద డిమాండ్ చేశారు. పరిశ్రమ హెచ్‌ఆర్ జోసెఫ్‌తో చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నెల్లూరు జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లెబర్ కమిషనర్ ఎన్.సురేష్, సురేషును కోరారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికి గాయాలు

వెంకటగిరి(సైదాపురం): వెంకటగిరిలోని బంగారుపేటలో బుధవారం బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు. బాధితుల కథనం మేరకు.. గూడూరుకు చెందిన రాజేశ్వరి తన కుమారుడు హనుమంతుతో కలిసి బైక్‌పై వెంకటగిరి బయలుదేరారు. బంగారుపేట తెలుగుగంగ కాలువ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో బైక్ అదుపుతప్పి ముళ్లపొదల్లో బోల్తాపడింది. రాజేశ్వరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. హనుమంతు స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు వారిని వైద్యశాలకు తరలించారు. దీనిపై ఆర్టీసీ డిపో మేనేజర్ వివరణ ఇస్తూ బస్సు డ్రైవర్, కండెక్టర్లను విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మాగుంట లేఅవుట్ బ్రాంచ్
సెంట్రల్ అవెన్యూ, మాగుంట లేఅవుట్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524003
ఇ-మెయిల్ : ubin0933104@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 54 ఆఫ్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన(సర్ఫేసి యాక్ట్ 2002)

డిమాండ్ నోటీసు

నుండి : తేది. 27.08.2024

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, 2002 యొక్క చట్టం 54 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాగుంట లేఅవుట్ బ్రాంచ్
దిగువ వారికి,

ఋణగ్రహీత/తనఖాదారు:	ఋణగ్రహీత:
శ్రీ తుమ్మల కిరణ్ బాబు, తండ్రి: తుమ్మల రామయ్య, ఫ్లాట్ నెం.108, భవానీ రెసిడెన్సీ, చిల్డ్రన్స్ పార్క్ దగ్గర, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524002	శ్రీ గద్దం ప్రసాద్, తండ్రి: గద్దం పేరయ్య, డి.నెం.1-54, గద్దం వారి పల్లి (పోస్ట్) గన్నేపల్లి, ఉదయగిరి మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524226

సర్ / మేడమ్,

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీ తుమ్మల కిరణ్ బాబు పేరున ఉన్న మా మాగుంట లేఅవుట్ బ్రాంచ్ వారి వద్దనున్న ఋణ ఖాతా బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున తేది. 25.08.2024 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది. 25.08.2024 నాటికి రూ. 85,96,803.80 పై (అక్షరాల ఎనభై ఐదు లక్షల తొంభై ఆరు వేల ఎనిమిది వందల మూడు రూపాయల ఎనభై పైసలు మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

క్ర. సంఖ్య	ఋణం యొక్క స్వభావం / అకౌంట్ నెంబరు	ఋణం మొత్తం (రూ.)	తేది. 25.08.2024 నాటికి బకాయి మొత్తము (రూ.)
1.	CHOME/ 560631000338045	రూ.97,50,000/-	రూ. 85,96,803.80 పై

మీకు మేము అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమును ఏ మాత్రము చెల్లించలేదు.

అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మొత్తము రూ. 85,96,803.80 పై (అక్షరాల ఎనభై ఐదు లక్షల తొంభై ఆరు వేల ఎనిమిది వందల మూడు రూపాయల ఎనభై పైసలు మాత్రమే) ఋణ పత్రములో చెప్పబడిన నియమ నిబంధనలోనున్న ఒప్పందపు వడ్డీరేటు ప్రకారము నెలవారీ వడ్డీతో సహా ఈ నోటీసు అందిన 60 [illegible]

సెక్యూర్డ్ ఆస్తుల వివరములు

[illegible]

తేది : 27.08.2024
ప్రదేశం : నెల్లూరు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాగుంట లేఅవుట్ బ్రాంచ్